క్లుప్తంగా

కలెక్టర్‌కు వినతి

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో విరిగిపోయిన ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ, శిథిలావస్థలో ఉన్న ఆలయ పూజారి గదులను తొలగించేందుకు బుధవారం నెల్లుట్ల గ్రామస్తులు కలెక్టర్ శివలింగయ్యకు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా డీపీఓ రంగాచారి, గ్రామ ప్రత్యేక అధికారి లతకు కూడా వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గొరిగె మల్లేశ్, ఉప్పల సాగర్, లక్ష్మీనారాయణ, రమేష్, ఉపేందర్, కొంరయ్య, నవీన్, శ్రీశైలం, హరీశ్, బయన్న తదితరులు ఉన్నారు.

పద్మశ్రీ సమ్మయ్యకు అల్లు అర్జున్ అభినందనలు



దేవరుప్పుల: ఇటీవల కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన ప్రముఖ చిందు యక్షగాన కళాకారుడు, హంస అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య–శ్రీరంజని దంపతులను నేషనల్ అవార్డు విన్నర్, యూత్ ఐకాన్ స్టార్, స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. బుధవారం హైదరాబాద్‌లో వారికి ఆహ్వానం పలికిన అల్లు అర్జున్ అంతరించిపోతున్న చిందు కళకు దేశ వ్యాప్త గుర్తింపు తేవడం సంతోషమని, రాబోయే సినిమాలలో చిందు కళాకారులకు తప్పక అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు సమ్మయ్య బృంద నిర్వాహకుడు గడ్డం సోమరాజు తెలిపారు.

సన్మానం



జనగామ: 17 సంవత్సరాలుగా దేశ సంరక్షణ కోసం ఆర్మీలో విధులు నిర్వర్తించి విరమణ పొందిన శామీర్‌పేట వాస్తవ్యుడు మాంద్ర కుమార్‌ను పవన్ కల్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ప్రతినిధులు బుధవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పవన్ కల్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అధ్యక్షుడు జోగు భాస్కర్, తోటకూరి అశోక్, పృథ్వీ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు అక్బర్ అన్న ఇటుకలశంకర్, జోగు ఉదయ్, దిలీప్, మామిడాల సాయిరాం, జంపాల సంతోష్, మను, భామండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని లింగంపల్లి, సాల్వపూర్, మసాన్‌పల్లి గ్రామాల్లో బుధవారం గ్రామ, మహిళా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అన్నబోయిన సత్తయ్య, బత్తిని వెంకటేష్‌గౌడ్, గజ్జి సత్తయ్య, సాల్వపూర్ మహిళా కమిటీ అధ్యక్షురాలిగా కడారి లింగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అరుణ్

తరిగొప్పుల: రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి ఉత్తర్వుల మేరకు మండలకేంద్రానికి చెందిన అర్జుల అరుణ్‌రెడ్డిని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని బుధవారం అరుణ్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, మండల కోఆర్డినేటర్ వగలబోయిన యాదగిరి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ యాకూబ్, అర్జుల పోషిరెడ్డి, అంకం సత్తయ్య, మంద చంద్రయ్య, ఇంద్రారెడ్డి, పండుగ కనుకయ్య, ఎర్రవెల్లి పోషయ్య, దామెర లూకా, మేర్గొజు నరహరి, గాదెపాక శ్రీనివాస్, దామెర మైఖేల్, ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

నియామకం

కొడకండ్ల: పాలకుర్తి నియోజకవర్గ ఎస్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శిగా రాపోలు సాయిగణేష్ నియామకయ్యాడు. మండలకేంద్రానికి చెందిన ఆయన ఎస్ఎస్‌యూఐలో చురుకుగా పనిచేస్తుండటంతో రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు.

చేయూత

బచ్చన్నపేట: పదో తరగతి వరకు తమతో కలిసి చదువుకుని అనారోగ్యంతో మృతిచెందిన స్నేహితుడి కుటుంబానికి మిత్రులు ఆర్థిక సాయం అందజేసి చేయూతనందించారు. మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన ఇటికాల బాలరాజు(45) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా 1995 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులు రూ.50 వేలు సేకరించి బాధిత కుటుంబానికి బుధవారం అందజేశారు. మాజీ సర్పంచ్ భవాని శశిధర్ రెడ్డి ,శ్రీరాముల కనకయ్య, సత్యం, నరేష్, దశరథ, అంజయ్య, పరుశరాములు, నర్సింహులు, చంద్రశేఖర్, రాము, రమేష్, సురేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటకు తెగుళ్ల బెడద

- మొగిపురుగు ఉధృతి
- మందులు పిచికారీతో ప్రయోజనం లేదు
- పైరు దున్ని మళ్లీ నాటు వేస్తున్న అన్నదాతలు
- పెట్టుబడిగా లక్షలాది రూపాయలు



కోమళ్లలో తెగుళ్లు సోకిన వరి పైరు

రఘునాథపల్లి: యాసంగి వరిసాగు వేసిన అన్నదాతలకు ఆదిలోనే తెగుళ్ల ఆశించడంతో ఆందోళన చెందుతున్నారు. వరి నాట్లేసిన వెంటనే మొగి, వేరు పురుగు సోకడంతో వేసిన నాట్లు వేసినట్టే ఉన్నాయి, తెగుళ్ల నియంత్రణకు రసాయన మందులను వినియోగించినప్పటికీ ప్రయోజనం లేక పోవడంతో కొందరు రైతులు పంటను దున్ని కొత్తగా మళ్లీ నాట్లు వేశారు. మరి కొందరు రైతులు ఏమి చేయాలో పాలుపోక నిస్సహాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. మండలంలో ఈ రబీలో 15,210 ఎకరాల్లో వరి సాగు చేశారు. వరి పంట సాగుకు ఇప్పటికే ఎకరాకు రూ.25 వేల ఖర్చయిందని వాపోతున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో మొగిపురుగు సోకడంతో రైతులు రెండు, మూడు పర్యాయాలు క్రిమిసంహారక మందులను పిచికారి చేయాల్సి వస్తుంది. ఆకులు పసుపు వర్ణంలోకి మారి పైరు ఎండిపోతుంది. నాటు దశలోనే మొగి పురుగు ఉధృతి పెరగడంతో కుదుర్లు నలుపు రంగులోకి మారి బియ్యం గింజ పరిమాణంలో లార్వా వ్యాపిస్తోంది. జింక్ లోపం, తెగుళ్లు ఆశించి నష్టాన్ని కలిగిస్తున్నాయి. తెగుళ్లతో వాటి నివారణకు అదనంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తోందని.. దిగుబడి తగ్గి పోయే అవకాశంఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మందుల పిచికారీతో ప్రయోజనం లేదు



గ్రామ శివారులో మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని వరి నాటు వేస్తే వేసిన నాటు వేసినట్లే ఉంది. పొలానికి ఎప్పుడు లేని విధంగా తెగుళ్లు సోకడంతో అదనంగా పెట్టుబడి అవుతోంది. ఇప్పటికే రెండు సార్లు రసాయనిక మందులు పిచికారి చేసినా ప్రయోజనం లేదు. తెగుళ్ల నివారణకు వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలి.

- చింతల రాజిరెడ్డి, రైతు, కోమళ్ల

అధికారులను సంప్రదించాలి



వరి పైరులో సస్య రక్షణ చర్యలు పాటించడంతో పాటు వ్యవసాయ అధికారుల సూచనలు రైతులు పాటించాలి. మొగిపురుగు నివారణకు ఎకరాకు 60 మి. లీ క్లోరోంత్రానిలిప్రోలే 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి, అగ్గి తెగులు సోకిన పొలానికి ట్రైఫ్లోస్ట్రోబిన్ ఎకరాకు 120 గ్రామాలు, జింక్‌లోపం నివారణకు ఎకరాకు 100 గ్రాముల చిలామిన్ పిచికారి చేసుకోవాలి.

- కాకి శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి, రఘునాథపల్లి

‘కార్పొరేట్’కు దీటుగా డీసీసీబీ సేవలు

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



బ్యాంకు సేవలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తరిగొప్పుల: కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అందిస్తున్న సేవలను ఖాతాదారులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డీసీసీబీ శాఖను వారు బుధవారం ప్రారంభించి మాట్లాడారు. పంట రుణాలతో పాటు తక్కువ వడ్డీ రేటుకు గృహ, తనఖా, బంగారు రుణాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్ గౌడ్, వైస్‌ఎంపీపీ చెన్నూరి ప్రమీలసంజీవ, ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, భూక్య జుంలాల్ నాయక్, డీసీఈఓ మహ్మద్ వజీర్‌సుల్తాన్, జనరల్ మేనేజర్ శ్రీధర్, బ్రాంచ్ మేనేజర్ గణేష్ తదితరులు ఉన్నారు.

పాఠశాలల్లో మాక్ జెడ్పీ సమావేశాలు



జనగామ రూరల్: సమావేశంలో విద్యార్థులు

తరిగొప్పుల: స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ప్రత్యేక అధికారి గోవిందు రజిత ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం మాక్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ అంశంపై చర్చించారు. జెడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్, జెడ్పీటీసీలు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులుగా వ్యవహరించారు. మేడారం సమ్మక్క– సారలమ్మ జాతరను ప్లాస్టిక్ రహితంగా నిర్వహించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాక్ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా పరిషత్ చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా, అధికార, విపక్ష పార్టీలకు చెందిన జిల్లా ప్రాదేశిక సభ్యులుగా, వివిధ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు, జర్నలిస్టులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రతిభను కనబర్చిన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం గణేష్‌రెడ్డితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

లింగాలఘణపురం: మండలంలోని చీటూరు ఉన్నత పాఠశాలలో బుధవారం మాక్ జెడ్పీ సమావేశాన్ని విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మక్క– సారలమ్మ జాతరలో పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల శుభ్రతపై చర్చించి తీర్మానాలు చేశారు. ఇన్‌చార్జ్ హెడ్మాస్టర్ కె.రమణ ఆధ్వర్యంలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు ఎం. కల్పన పర్యవేక్షణలో సమావేశం నిర్వహించగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు పట్టణంలోని ధర్మకంచ పాఠశాల, ఓబుల్‌కేశాపూర్, గానుగుపహాడ్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు మాక్ జెడ్పీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఈఓ రాము సందర్శించి విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు వి.వీరాంజని, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్నమడూరులో..

దేవరుప్పుల: చిన్నమడూరు హైస్కూల్‌లో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు కమల ఆధ్వర్యంలో విద్యార్థులు మాక్ జెడ్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడారం జాతరలో పర్యావరణ పరిరక్షణపై చర్చాగోష్టి నిర్వహించి అవగాహన కల్పించారు.

అభినందనీయం

రఘునాథపల్లి: పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవగాహన పొందడం అభినందనీయమని మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మండలంలోని 16 ఉన్నత పాఠశాలల్లో సమ్మక్క -సారక్క జాతరలో పర్యావరణ పరిరక్షణ అనే అంశాలపై అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని నిడిగొండ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఆనంద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై చక్కగా వివరించడం పట్ల నోడల్ అధికారి వారిని అభినందించారు. సమ్మక్క–సారక్క జాతరలో భక్తులు ప్లాస్టిక్ రహిత వస్తువులనే వాడాలని ఆయన పేర్కొన్నారు.

వానకొండయ్య గుట్ట రక్షణలో బీఆర్‌ఎస్ ముందంజ



మాట్లాడుతున్న సుందర్‌రామిరెడ్డి

దేవరుప్పుల: వానకొండయ గుట్ట పరిసరాల్లో క్వారీ అనుమతుల నివారణలో బీఆర్‌ఎస్ పార్టీగా తాము ముందంజలో ఉండి పోరాటం చేపట్టామని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి అన్నారు. బుధవారం మండల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు తీగలదయాకర్, మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, ప్రధాన కార్యదర్శి చింత రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ దారవత్ రాంసింగ్ నాయక్, మాజీ ఎంపీపీ కొల్లూరి. సోమయ్య,అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లయ్య,సీనియర్ జోగు సోమనర్సయ్య, అలకుంట్ల యాదగిరి,గడ్డం రాజు,అర్జున్, సోమయ్య,కారుపోతుల యాదగిరి, తాటిపెల్లి మహేష్, ఐలయ్య,వెంకన్న, మల్లేష్, భూస్వామి,యువజన నాయకులు గుండె.రమేష్,శ్రీకాంత్, యాకుబ్,శేఖర్,సామ్రాట్,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలి



ఆలయ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న నాయకులు

పాలకుర్తి టౌన్: ఈనెల 15న నిర్వహించే గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కొడకండ్ల, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోత్ హమ్యానాయక్ కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీ సెల్ నాయకులతో కలిసి సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణ ప్రదేశాన్ని వారు సందర్శించి పరిశీలించి మాట్లాడారు. కొడకండ్ల, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధరవత్ సురేష్‌నాయక్, గిరగాని కుమారస్వామి, యూత్ నియోజవర్గ అధ్యక్షుడు ధారవత్ రాజేష్‌నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు లావుడియా భాస్కర్‌నాయక్, సజ్జన్‌నాయక్, శ్రీను నాయక్, సేవాదల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ల ఆదినారాయణ, కిషన్‌నాయక్, బోడ మహేందర్, బాలజీ, తదితరులు పాల్గొన్నారు.

వామ్మో కుక్కలు



వార్డులో స్వైర విహారం చేస్తున్న కుక్కలు

జనగామ: పట్టణంలోని 27వ వార్డులో కుక్కలు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పొద్దంగా వీధుల్లో హల్‌చల్ చేస్తూ పిల్లలు, వృద్ధులు, రోడ్డు వెంట వెళ్తున్న వారిపై దాడులు చేస్తూ తెల్లవార్లు అరుస్తున్నాయి. దీంతో ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, విద్యార్థులు పాఠశాలకు వెళ్లే సమయంతో పాటు తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో కుటుంబ సభ్యులు దగ్గరుండి తీసుకువస్తున్నారు. చేతిలో కర్రలు లేనిదే బయటకు వచ్చే పరిస్థితి లేదని మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజల పక్షపాతి సీపీఎం

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని, మొదటి నుంచి సీపీఎం ప్రజల పక్షపాతియని పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మండలంలోని కోమటిగూడెంలో సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు సీపీఎంలో చేరారు. ఈ సందర్భంగా కనకారెడ్డి వారికి సీపీఎం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యుడు యాకయ్య, యాకయ్య, మల్లయ్య, రవి, సాయికుమార్, ప్రకాష్, సందీప్, రూబెన్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీమెటీరియల్ అందుకున్న విద్యార్థులతో నరేందర్

బచ్చన్నపేట: మండలంలోని అన్ని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించినట్లు ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్, కల్నల్ సి.నరేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఇటుకాలపల్లి సెకండరీ పాఠశాలలో డీఈఓ రాముతో కలిసి స్టడీ మెటీరియల్ అందించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ గౌసియా బేగమ్, నోడల్ అధికారి మూర్తి, హెచ్‌ఎం వెంకట్ రెడ్డి, ట్రస్ట్ ఇన్‌చార్జ్ గొట్టె కనుకయ్య, ఉపాధ్యాయులు వేణు, చంద్రశేఖర్‌రావు, కృష్ణమోహన్, మురళీకృష్ణ, యాదగిరి, స్వామి, విష్ణుకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం చేయొద్దు



నర్మెటలో అదనపు కలెక్టర్‌ను సన్మానిస్తున్న అధికారులు



కొడకండ్లలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

నర్మెట: గ్రామాల ప్రత్యేక అధికారులు విధులను నిర్లక్ష్యం చేయొద్దు.. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా స్థానిక జీపీ కార్యాలయం ఆవరణలో బుధవారం మండల ప్రత్యేక అధికారి దామోదర్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. వేసవి ప్రారంభం కానున్నందున తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని చెప్పారు. పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు మురుగు నీటి నిల్వలు లేకుండా చేయాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి కందకట్ల శ్రీధర్, బిల్‌కలెక్టర్ చిర్ర వెంకట్‌రెడ్డి, మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేముల సదానం, జేఎల్ఎం సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్‌లో జరిగిన గ్రామసభలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల్లో భాగస్వాములు కావాలి

కొడకండ్ల : గ్రామాల్లో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక జీపీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. వచ్చే వేసవి కాలంలో ఉష్ణోగ్రత తీవ్రత అధికంగా ఉంటుందని, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఓ మొగులప్ప, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, కోఆప్షన్ సభ్యుడు నసీరుద్దీన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వారోత్సవాలను విజయవతంగా నిర్వహించాలి

పాలకుర్తి టౌన్: పారిశుద్ధ్య వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా ఆదనపు కలెక్టర్ ఫర్మర్ పింకేష్‌కుమార్ సూచించారు. ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా మండంలోని గూడూరులో నిర్వహించిన పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. ప్రత్యేక అధికారులు ఎంపీడీఓ అశోక్‌కుమార్, తహసీల్దార్ వెంకటేశం, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జయంతి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సంధ్య, ఆర్‌అండ్‌బీ డీఈ జీవన్‌కుమార్, ఏఈ ప్రశాంతి, పీఆర్ ఏఈ శ్రీనివాస్‌లు, రవికుమార్, గోపాల్, సమంత్, శ్రీధర్, ఏపీఓ మంజుల, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు సహకరించండి

దేవరుప్పుల: ప్రభుత్వం తలపెట్టిన ప్రత్యేక పాలనకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జనగామ ఆర్డీఓ మురళీకృష్ణ సూచించారు. మండలంలోని ధర్మాపురం, దేవరుప్పుల, ధర్మగడ్డతండా తదితర గ్రామాల్లో ప్రత్యేక పాలన తరుణంలో చేపట్టిన గ్రామ సభలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీఓ ఉమామహేశ్వర్, ఎంపీఓ సురేష్‌కుమార్, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యదర్శులు అందుబాటులో ఉండాలి

చిల్పూరు: సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నందున గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని డీపీఓ రంగాచారి అన్నారు. చిన్నపెండ్యాలలో గ్రామసభను, మల్కాపూర్ జీపీలో రికార్డులను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి డీపీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీఓ మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి పన్నీరు మధుసూదన్, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ కొంగరి రవి, బబ్బుల వంశీ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామంలో ప్రధానంగా పారిశుద్ధ్య సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని ల్యాండ్ సర్వే ఏడీ, శివునిపల్లి ప్రత్యేక అధికారి కొండల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శివునిపల్లి స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి బుధవారం గ్రామంలోని వార్డులను సందర్శించారు. అదేవిధంగా నర్సరీ, వైకుంఠధామం, పల్లె ప్రకృతివనం, సెగ్రిగేషన్‌షెడ్‌లను సందర్శించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈఓ తిరునగరి శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈఓ శ్రీకాంత్, ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, ఎంపీటీసీ రాజు, జూనియర్ అసిస్టెంట్ సుమలత పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాలపై చిత్తశుద్ధితో పనిచేయాలి

రెవెన్యూ డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌లో ప్రధానంగా మౌలిక సౌకర్యాలైన నీరు, పారిశుద్ధ్యం , విద్యుత్‌సరఫరా తదితర అంశాల విషయమై పంచాయతీ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని ఘన్‌పూర్ ప్రత్యేక అధికారి, ఆర్‌డీఓ వాసం రామ్మూర్తి అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ముందుగా పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘన్‌పూర్‌లో ప్రధానంగా పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉందని, ఈ విషయమై ప్రత్యేక చొరవతో పనిచేయాలన్నారు. ఈఓ సత్యనారాయణ, నర్సింహులు పాల్గొన్నారు.

పరిశుభ్రతలో భాగస్వాములు కావాలి

రఘునాథపల్లి: గ్రామ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండలంలోని శ్రీమన్నారాయణపురం ప్రత్యేకాధికారి, తహసీల్దార్ పురం యుగేందర్ గ్రామస్తులకు సూచించారు. గ్రామ పంచాయతీ వద్ద జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 15 వరకు గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందులో గ్రామస్తులందరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. అంతకు ముందు తహసీల్దార్ స్థానికులతో కలిసి వీధులను సందర్శించి డ్రైనేజీల్లో ఎవరూ చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేయవద్దని గ్రామస్తులకు తెలిపారు. అలాగే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా మండల వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించారు.

గ్రామస్తులు భాగస్వాములు కావాలి

బచ్చన్నపేట: గ్రామాభివృద్ధిలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని మండలంలోని అన్ని గ్రామాల స్పెషలాఫీసర్లు అన్నారు. గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గ్రామ సభలను ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు, స్పెషలాఫీసర్లు పాల్గొన్నారు.

చిల్పూరు: గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల ప్రత్యేకాధికారి, మల్కాపూర్, కొండాపూర్ పంచాయతీల అధికారి కొర్నేలియస్ పిలుపునిచ్చారు. మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీఓ మధుసూదన్, డీటీ విమల, నరేష్‌బాబు పాల్గొని ప్రజల నుంచి సమస్యలను అగడిగి తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు మధుసూదన్, పుల్ల శ్రీకాంత్, శశిధర్‌రెడ్డి, స్నేహ పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

జఫర్‌గఢ్: పల్లెల్లో పచ్చదనం పరిశుభ్రత పాటించాలని ఎంపీపీ రడపాక సుదర్శన్ కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పారిశుద్ధ్య పనుల్లో భాగంగా మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి అశ్విని, మాజీ సర్పంచ్ అనిత సుధాకర్‌బాబుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా తిడుగు, సాగరం గ్రామాలల్లో పరిశుభ్రతపై తహసీల్దార్ ఆంజనేయులు ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి



నర్మెట: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి అన్నారు. ఆరు గ్యారంటీల్లో ఒకటైన గృహలక్ష్మి 200 యూనిట్ల ఉచిత గృహవిద్యుత్ దరఖాస్తు విధానాన్ని బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి మండలకేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. లబ్ధిదారులు విద్యుత్ అధికారులకు సెల్ నంబర్, రేషన్ కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులు అందజేసి వారికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఫరీదుల యాదయ్య, మండల అధ్యక్షుడు బండి అశోక్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు పులి రేణుక, ఉపాధ్యక్షుడు మడిపెద్ది స్వామి, యూత్ అధ్యక్షుడు పల్లె ప్రభుదాస్, ఉపాధ్యక్షుడు శివారాత్రి మహేష్, సీనియర్ నాయకులు కొన్నె ఆంజనేయులు, గొట్టె రాజశేఖర్, మూల చందర్, బత్తుల కరుణాకర్, ఇరుగు బుచ్చయ్య, కొలె పాక అంజయ్య, కిన్నెర సుదర్శన్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉజ్వల భవిష్యత్‌కు ఇంటర్ విద్య కీలకం

దేవరుప్పుల : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ దిశ నిర్దేశించే ఇంటర్ విద్య అత్యంత కీలకమనీ జిల్లా ఇంటర్ విద్యాధికారి బైరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్‌వేల్ డేకు ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పాలకుర్తి: నియోజకవర్గ కేంద్రంలో గౌడ హక్కుల పోరాట సమితి నూతన క్యాలెండర్‌ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాడిశెట్టి వెంకన్న, గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకుడు ఝలికట్టె విజయ్‌కుమార్, మూల వెంకటేశ్వర్లు, చిత్తలూరి నారాయణ, బిక్కి బుచ్చయ్య, గిరగాని సమ్మయ్య, కమ్మగాని పరమేశ్వర్, తాళ్లపల్లి ఉప్పలయ్య, తాళ్ల సోమనారాయణ, వెంకయ్య పాల్గొన్నారు.

పరామర్శ

పాలకుర్తి టౌన్: కొండాపురం మాజీ సర్పంచ్ గడ్డం యాకయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఆరోగ్య పరస్థితిని అడిగి తెలుసుకున్నారు.

తొర్రూరులో..

మండలంలోని తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనే మైసిరెడ్డి తల్లి సోమనర్సమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. బాధితకుటుంబాన్ని ఎంపీపీ నాగిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాందాస్, ఎంపీటీసీ కౌసల్య, బాలునాయక్ పరామర్శించారు.

నివాళి

కొడకండ్ల: మండలకేంద్రానికి చెందిన వస్త్ర వ్యాపారి తుమ్మ నర్సయ్య అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, జిల్లా కార్యదర్శి సోమనర్సయ్య, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా, బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్, భిక్షపతి తదితరులు నర్సయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామంలో ఇటికాల బాల్‌రాజ్ మృతిచెందాడు. కాగా బాధిత కుటుంబసభ్యులను బీఆర్‌ఎస్ నేత, సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్ పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం బుధవారం అందజేశారు.